
వి. రాజా రామ మోహన రావు

# మన చుట్టూ



(నీచుట్టూ వున్న వాతావరణం ఎలాంటిదైనా నువ్వు నీతిగా వుంటు అనటం ఎంత వరకు న్యాయం?)

"అసలిక్కడ జరిగే యవ్వారాలన్నింటికీ ఆయువుపట్టు లాంటోడివి.... నువ్విలా మడిగట్టు కూర్చుంటే ఎలావంతు రా...." అంది లక్ష్మి నవ్వుతూ.

"సరి .... సర్లే .... నువ్వెళ్ళు .... నీ రూం నెంబర్ చెప్పేరా ...." అన్నాడు సత్యం.

"ఫెల్తా .... కానీ నీకు గాని గాః మళ్ళితే మాత్రం సిగ్గుపడకుండా చెప్పు .... "అంది లక్ష్మి వో వోరచూపు విసిరేస్తూ ..

నడుం తిప్పుకుంటూ మెట్లవేష వెడుతున్న లక్ష్మిని చూస్తుంటే సత్యం పాతికేళ్ళ వయసు అగ్గివుల్ల సెగ తగిలినట్టు ఓ క్షణం చురుక్కుమంది.

ఆశ, అవకాశం లేక కాదు. లక్ష్మే కాదు. లక్ష్మిలా వొంటి వ్యాపారం కోసం ఆ శ్రీనివాసా లాడ్జికి రోజూ వచ్చే ఆడాళ్ళు యింకా చాలా మందున్నారు. తను యిష్టపటమే ఆలశ్యం .... ఎవరూ కాదనరు. సత్యం వయసు, శరీరం ఆడ అనుభవం కోసం ఆరాటపడుతున్నాయి. కంటి కెదురుగా ఆహారం వుంది .... ఆకలుంది .... అయినా కడుపు నింపుకోవాలని పించటం లేదు సత్యానికి.

సత్యం ఆ లాడ్జిలో ఉద్యోగానికి చేరి వారంరోజులైంది. ఆ ఉద్యోగానికి యిదీ అని ఓ పేరు పెట్టటం కష్టం. ఆ లాడ్జికి కేషియరు, గుమాస్తా, మేనేజర్ అన్నీ సత్యమే. ఇంటికి భోజనానికి వెళ్ళినప్పుడు, మరీ అలసటగా వుండి ఓ అరగంట నడుం వాల్చినప్పుడు కేష్ బాక్స్‌కి తాళం వేసుకుని కౌంటర్ పనికుర్రాళ్ళలో ఎవరికో ఒకరికి అప్పచెపుతాడు.

శ్రీనివాసా లాడ్జి మరీ పెద్ద లాడ్జేం కాదు. తాలుకా హెడ్ క్వార్టర్స్ అయిన ఆ ఊరు లాగే ఆ లాడ్జి అన్నిరకాలుగా మధ్యస్థితి లోనే వుంది. పదిహేను గదులున్న ఆ లాడ్జి ఆడ వ్యాపారంలో తప్ప ఆ ఊళ్ళో లాభసాటిగా నడవదని ఓనర్‌గారు ఎప్పుడో గ్రహించాడు. అందుకే అవసరమైనవాళ్ళతో అన్నిరకాల వ్యవహారాలు కుదుర్చుకుని శ్రీనివాసా లాడ్జిని ఊళ్ళో మంచి ఆడ పేరున్న లాడ్జిగా తయారుచేశారు.

లాడ్జి తాలూకు పనే కాకుండా, ఆ లాడ్జిలో జరిగే వ్యవహారాలే కాకుండా యీ వారం రోజుల్లో సత్యానికి యింకా చాలా విషయాలు తెలిశాయి.

మనసుకి, బతుక్కి, మఃఖానికి రంగేసుకుని, నిరుత్సాహాన్ని, నీరసాన్ని, విర్లిప్తతని ఉత్సాహంగా, వెకిలి వేళాకోళాలుగా, బూతు జోకులుగా మార్చేసుకుని చలనం వం[illegible]ని గబ్బిలాల్లా ఆ లాడ్జికే అంకితం అయిపోయి బతికే లక్ష్మిలాంటి ఆడవాళ్ళ జీవితాలతో పరిచయం ఏర్పడింది. వాళ్ళ సంపాదనెంతో, అందులో ఇతరుల వాటాలెంతో తెలిశాయి, రక్తం కనిపించకుండా, కత్తిపోటు లేకుండా నిత్యం జరిగే ఎన్నోరకాల మానసిక హత్యలు తెలిశాయి. జరిపించే వాళ్ళు వేరే ఉన్నా, యివన్నీ తన చేతి మీదుగా జరగడం మహా నరకంగా వుంది సత్యానికి. అందుకే అంతమంది ఆడవాళ్లు కంటికెదురుగా ఉన్నా, వాళ్ళు కవ్విస్తున్నా ముందుకి అడుగు పట్టంలేదు. లక్ష్మి కాదు, అక్కడ ఇంకే ఆడమనిషితో కొంచం చనువుగా వున్నా, తనూ ఏదో హత్య చేసే ప్రమాదం వుందన్నంత బెరుకు పటుకుంది.


LODGE

లక్ష్మి పైకి వెళ్ళి అప్పుడే వ... నిమిషాలవుతోంది. లక్ష్మి కూడా పైకి వెళ్ళిన మగ మనిషిని కూడా చూశాడు సత్యం. "ఈపాటికి గది చేరుంటారు. తలుపులు వేసేసుకునుంటారు" .... అక్కడ జరిగేవన్నీ కళ్ళ ముందు కదులుతున్నట్టుంది. సత్యం గుండెల దగ్గర బైల్దేరిన సన్నని వొణుకు క్రమేపీ వొళ్ళంతాపాకింది. ఏదో ...క, ఏదో ఆరాటం శరీరాన్నంతా కాల్చి వరగ పెడుతున్నట్టుంది. కూచున్న వాడు చటుక్కున లేచి సిగరెట్ వెలిగించాడు-రెండు మూడు అగ్గి పుల్లలో తంటాలు పడితే నే తప్ప సిగరెట్ వెలగలేదు.

## అద్వైతం

గుడిహాళం రఘునాథం

ఇక నేను కవిత్వం, నాజీవితం కవిత్వం
పగలంతా రెక్కలు టపటపా కొట్టుకుంటూ
నాకళ్ళలో వాలే బాధాదృశ్యాలు కవిత్వం
నిద్రోద్యానపు కావలులు-కలలు కవిత్వం
ఎప్పుడూ వికసించని అద్దంపువ్వు
రోజూమూగే ముఖభంభరాలూ కవిత్వం
వొంటిని ఆప్యాయంగా నాలుకతో
తడుముకుపోయే
"గాలిగోమాత" కవిత్వం
పర్వత సముదాయంలా వడున నీలోంచి
నేను వడివడిగా, గలగలగా పరిగెత్తి
పోవడం_ కవిత్వం.
బాధల్లో
నాకు తోడుందామని పరిగెత్తుకొచ్చే
రెండు కన్నీటి చుక్కలు కవిత్వం.
ఆవేదనలో
అసంబద్ధంగా, చిన్న కుర్రాడి అడుగుల్లో
పరిగెత్తుకొస్తున్న
నా పదచిత్రాలు కవిత్వం
నేను కవిత్వం, నా జీవితం కవిత్వం
ఇకపై
నాకళ్ళలో పుష్పించి
నా పెదాలపై ఫలిస్తున్న
సకల ప్రపంచం కవిత్వం!

అంతకు ముందు సిగరెట్ అలవాటు లేదు సత్యానికి. జరక్కూడనివి జరుగుతున్నాయి. అవి తప్పని సరిగా జరిపించే వుద్యోగం తనది. ఉద్రేకపరిచే వాతావరణం .... ఆ వుద్రేకాన్ని తట్టుకోవాలన్న పట్టుదల .... లొంగి పోతానేమోనన్న భయం. వీటన్నింటికీ అవుట్ లెట్‌గా, ఇంకేం చెయ్యాలో తోచక నాలుగు రోజుల్నించీ సిగరెట్లు కాల్చటం ఆరంభించాడు.

పరిస్థితులన్నీ తెలుసు. నిరుద్యోగిగా నాలుగేళ్ళు నానాయాతనా పడ్డాడు. గొప్ప వుద్యోగాలు కాకపోయినా ఏ చిన్నదైనా గవర్నమెంట్ జాబో, లేదా ఏదేనా ఫ్యాక్టరీ జాబో దొరుకుతుందని ఎంతో ఆశపడ్డాడు. అప్లికేషన్ పంపిన ప్రతి సారీ వుత్సాహాన్ని ఎరువు తెచ్చుకున్నాడు, అయినా సత్యం ఆశ ఫలించలేదు.

ఊరికే కూచోలేక, ఇంటో యిబ్బందులు చూళ్ళేక చివరికి తండ్రితో సత్యమే చెప్పాడు .... "వందిచ్చినా, యాభై యిచ్చినా సరే, ఏదేనా కొట్లో లెఖలు రాసే వుద్యోగమైనా" చూడమని సత్యం అలా చెప్పాక, ఆయన నెల రోజులు ప్రయత్నించాక ఈ వుద్యోగం దొరికింది.

నెలకి రెండొందల జీతం .... అందులో వున్న వుళ్ళో అనేటప్పటికి, సత్యంతోపాటు ఆ ఇంటి వాళ్ళందరూ ఏనుగెక్కినంత సంబరపడ్డారు.

శ్రీనివాసా లాడ్జి ఆ ఊరి మునిసిపాలిటీ మాజీ ఛైర్మన్‌గారిది. సత్యం ఉద్యోగంలో చేరే రోజు ఆయన్ని చూశాడు.

"నువ్వు కొంచం అక్కడుండి అన్ని పనులూ కనిపెట్టుకునుంటే చాలు. ఏదో జరుగుతుందని, గొడవలొస్తాయనీ కంగారు పడి భయపడకు. ఊళ్ళో అందరూ మన వాళ్ళే. ఏ గొడవా రాదు. ఏం జరిగినా నేనున్నాను .... నేను చూసుకుంటాను ...." అన్నాడాయన. అప్పుడు ఆయన మాటలు అంతగా అర్థం కాలేదు సత్యానికి. పక్కనే వున్న తండ్రిని అడుగుదామనుకున్నాడు, కానీ అవకాశం దొరకలేదు. మాజీ ఛైర్మన్ గారి మాటల్లోని అంతరార్థం లాడ్జిలో చేరాక తెలిసింది

లాడ్జిలో పరిస్థితి, వాతావరణం పూరిగా అర్థం అయ్యాక ఆ ఉద్యోగం మానేద్దామా అనుకున్నాడు. నిరుద్యోగం భయపెట్టింది. నెలకి రెండొందల జీతం చూస్తూ వదులుకోటం పెద్ద నిధిని వదులుకోటమే అనిపించింది. వొదల్లేక, యిమల్లేక ఆరోజునుంచీ యాతనగానే వుంది సత్యానికి.

తాగుడు.... పేకాట.... బ్రాకెట్ .... అద వాళ్ళు .... బ్రోకర్లు .... రూపాయికోసం, పావలాకోసం ఎన్నోరకాల కక్కుర్తి, ఎతులు, ప్రయాస.... రోజురోజుకి మొండిగా, మోటుగా మారిపోతున్న మనుషులు.... వీటన్నింటి మధ్య యిబ్బందిగా, అసహనంగా గడుపుతూనే వున్నాడు సత్యం. అనారోగ్యమే ఆనందంగా, మురటుతనమే జీవితంగా చెలామణీ అయిపోతోంది ఆ శ్రీనివాసా లాడ్జిలో.

మరో అరగంటకి మేడమీంచి కింది కొచ్చింది లక్ష్మి. కిందికి రావటమే తిన్నగా సత్యం దగ్గరకొచ్చి రూమ్ తాళం చెవి యిచ్చింది.

అరగంట క్రితం మేడమీదికి వెళ్ళిన లక్ష్మి వొంటికి, యిప్పుడు తిరిగొచ్చిన లక్ష్మి ఒంటికీ తేడా ఏమైనా ఉందా అన్నట్టు ఆమె వైపు పట్టి పట్టి చూశాడు సత్యం.

"సచ్చినోడు ఒళ్ళంతా కుళ్ళబొడిచేశాడు. టీ పడితేనే గానీ లాభం లేదు.... తెప్పించు కుందామా...." అంది లక్ష్మి కౌంటర్ పక్కకొచ్చి నిలబడుతూ.

"సరే! అన్నట్టు తలూపి కుర్రాడిని పిలిచాడు సత్యం.... టీ చెప్పాడు. ఇంకా లక్ష్మి వేపే చూస్తున్నాడు సత్యం. మనసులో వేడి ఆలోచనలు కదులూనే వున్నాయి. సత్యం ఆలోచనకి చూపుకీ లక్ష్మి మెడమీద నల్లగా కమిలిన మచ్చ ఓకేసారి కనిపించింది. వెంటనే.... "ఆ మచ్చేమిటి లక్ష్మి" అనడిగాడు....

చేత్తో తడుముకుంటూ.... "సచ్చినోడు కొరికాడు...." అంది లక్ష్మి.

"మరి నెప్పెట్టలేదూ...." అన్నాడు సత్యం.

"ఎందుకు పెట్టదూ...." అంది లక్ష్మి నవ్వుతూ.

. ఆ నవ్వు బాణంలా వచ్చి గుచ్చుకుంది సత్యానికి.

లక్ష్మిని ఆ మచ్చ గురించి అడిగినపుడు తనలో సానుభూతి లేదని సత్యానికి తెలుసు.


క్ష్మి ఒంటిం వేపుక, ఆ మ చ్ఛ వెనక వున్న కసిని, ఔవ్వద్రేకాన్ని అంచనా వేసుకుంటోంది. సత్యం మన ం. లక్ష్మి అలా నవ్వటం, మెత్తగా జవా చెప్పటంతో సత్యం యింక సూటిగా లక్ష్మి వేపు చూ శ్కేక తల దించుకున్నాడు.

కుర్రాళ్ళు టీ తెచ్చి కౌం ర్ మీద పెట్టి వెళ్ళిపోయాడు .... టీ తాగ కుండగా లక్ష్మి సత్యం వేపు చూస్తూ .... "నీ బాధ నాకు తెలుసు .... ఎన్నాళ్ళిలా య తనపడ తావు చెప్పు .... ఎదురుగా అ స హనం యివన్నీ చూస్తూ నీ వయసుని బిగ బ్టుకుని ఎందుకీ బాధ .... మనం తప్పా ని ళ్ళా ఆలోచిం చేలా వుందా బతుకు ... ందుకే తొందరగా అటో ఇటో తేల్చుక ...." అంది. అవి కారా కిళ్ళీ కోసం వెళి ంది.

"అవును. లక్ష్మి అన్న ంఎన్నాళ్ళిలా.... ఎటో అటు తేల్చుకోవా .... అయినా తప్పేముంది ... తనొక ండూ మడికట్టుక్కూచున్నంత మా త్రాన లక్ష్మి వాళ్ళ జీవితాలు మారిపోతాయా .... వాళ్ళకి మగాళ్ళ బాధ తప్పిపోతుందా .... ప్పేం వుంది.... అందరి లాగే తనూ డబ్బి చ్చే స్తే సరి .... లక్ష్మి ఒంటి వేపు, మరో సరస్వతి శరీరం వేపు పరిగెడుతున్నాయి సత్యం ఆలోచనలు. వున్నట్టుండి వులిక్కిపడ్డా .... అలా పరిగెడుతున్న ఆలోచనకి కొ డా దెబ్బ తగిలి వచ్చింది.

"ఛ .... ఎంత దారుణం.... నిత్యం యిక్కడి దారిద్ర్యాన్ని చూస్తూ అందులోని నికృష్టాన్ని, వంపె ఝుంచిన రూపాయలో పావలా ఐనా తిన గా వాళ్ళ కడుపుకి చేరని యీ ఆడ శరీ రాల బానిసత్వాన్ని చూస్తూ.... దీనికన్నా అ మానుషం ఇంకోటి లేదని మధనపడిన తనలో ఎంతమార్పు.... లక్ష్మితో సంపర్కం ఏర్పిచ్చేస్తే సరిబే అన్న స్థితికి తను దిగజారి తంటే.... అసహనంగా లేచాడు సత్యం. ఆ హాలునంతా కలయచూశాడు....బ్రోక రాముడు, రిక్షాలోగులు మెట్లమీద కూచ ని బ్రాకెట్ చార్టు చూస్తున్నారు, అప్పుడే లక్ష్మి, సరస్వతి కలిసి మెట్లెక్కుతున్నారు. తను క్కడ్నించో ఎక్కడికో పడిపోతున్నట్టనిపించింది సత్యానికి. పిలిచి పలకరిస్తే చాలు జో గులు బూతుకబుర్లే చెపుతాడు....కాస్సేపు సగరు ంటే చాలు రాములు ఏ ఆడది ఎలా దో చెప్పే దీక్ష సరిగా వాగుతాడు. .లక్ష్మి...సరస్వతి అందరి పద్ధతి తెలుసు సత్యానికితనలోని ఆరాటానికి బాధకి వీళ్ళుఆధారమనితెలుసు. అయినావీళ్ళె వరిమీదా కోపంగాలేదు సత్యానికి...వాళ్ళందరి మీద యిష్టంగానేవుంది. ఆలోచన సాగిన కొద్దీ కోపమంతా ఆ లాడ్జిమీద ఆ వాతావరణం మీదే కలుగుతోంది. ఓగంట సేపు మధనపడ్డాడు.

ఆ తర్వాత సత్యం ఆలోచన వోదారికి వచ్చేసింది. తనింకా అదే వాతావరణంలో వుండటం ఏ మాత్రం మంచిది కాదనుకున్నాడు.




○ ○ ○ ○

తనలోతను తర్జన భర్జన పడ్డా చివరికి తండ్రికి చెప్పేశాడు "లాడ్జిలో ఆ వుద్యోగం చెయ్యటం తనకియిష్టంలేదని...."తండ్రితో అలా చెప్పేశాక పెద్దబరువు తీరినట్టనిపించింది సత్యానికి.

సత్యం అన్నది వినగానే దెబ్బతిన్న పక్షిలా అయింది ఆయన ముఖం. ఓక్షణానికి నెమ్మదిగా.... ఏం....ఏంజరిగిందీ.... అని అడిగారు.

"కొత్తగా ఏంజరగలేదు...కానీ అక్కడ ఆ వాతావరణమే బాగోలేదు. తాగుడు, పేకాట....ఆడాళ్ళగొడవలు..వీటిమధ్యనాకు ఏదోలా వుంది" అన్నాడు సత్యం.

ఆయన చాలాసేపు ఏం మాట్లాడలేదు. ఆయనమౌనం చూసి తనుచెప్పిన విషయం తండ్రికిఅర్థమైందని ఆనందించాడు సత్యం.


సత్యం అనుకున్నట్టుగానే ఆయనకి విషయం అర్థమైంది. దాంతోపాటు కొడుకు పాతికేళ్ళ వయసు, మంచివేపు మొగ్గుచూపించే సత్యం మనసుకూడాఆయనకి గుర్తొచ్చాయి. అయినా వీటన్నింటి కన్నా సత్యం తెచ్చే రెండొందల జీతంతో తీర్చాలను కున్న అప్పులు, అంచనాలు మరింత బలంగా గుర్తొచ్చాయి.

చివరికి బలవంతంగా గొంతు పెగుల్చుకుని, కన్నీళ్ళుమాత్రమే తక్కువైన ముఖంతో...."నువ్వలాఅంటేనేనేంచెప్పనుసత్యం. దొరక్క-దొరక్క-యిన్నాళ్ళకి ఈ వుద్యోగమేనా దొరికింది. నాలో ఏమాత్రం ఓపిక మిగులుందో నీకు తెలియందికాదు. నీ సాయముంటేనేమనిల్లు అంతంతమాత్రం. నువ్వా వుద్యోగం మానేస్తే ఏపూటపస్తుండాల్సివస్తుందోనన్న బెంగ తప్పదు. నీ మనసు నాకు తెలుసు....నువ్వే కొంచం నిలదొక్కుకుంటే సరి" అన్నాడాయన. అన్నవి నాలుగు మాటలే అయినా చిన్నకుర్రాడిలా ప్రాధేయపడుతున్న తండ్రిదైన్యం సత్యం మనసులోకి పెద్ద బండరాయిలా దిగింది.

తనని తప్పనిసరి వ్యభిచారానికి పంపుతున్నట్టున్న తండ్రిముఖం చూస్తూయింకేం మాట్లాడలేక పోయాడు సత్యం.

○ ○ ○ ○

రోజులు గడుస్తూనేఉన్నాయి. శ్రీనివాస లాడ్జిలో సత్యం ఉద్యోగం చేస్తూనేవున్నాడు. రోజురోజుకి పెరుగుతున్న వేడిలో సత్యం




కోరికవుడుకుతూనే వుంది. సరస్వతి కని పిస్తూనే ఉంది. లక్ష్మి ఆహ్వానిస్తూనే వుంది. అఖరికి ఓరోజు లక్ష్మి సరస్వతి కలిసి తమ మనసులో మాట బైటపెట్టారు.

"మనం యిక్కడ కలిసి మెలిసి గడ పటం మొదలై నెలదాటింది. ఎక్కడున్నావు గొంగళి అంటే.... వేసిచోటే అన్నట్టుంది నీ ధోరణి. కొంచం మేం చెప్పేది విన్నను పెట్టి విను"....అని వివరంగా సంగతంతా చెప్పారు. దానివల్ల సత్యం వాటాకి వచ్చే లాభం ఎంతో కూడా చెప్పారు.

ఆ లాడ్జిలో లక్ష్మిగానీ, సరస్వతిగానీ, మరే ఆడమనిషైనాగానీ ఓసారి మగ మని షితో గడిపినందుకుగాను రూము అద్దెగా అయిదు రూపాయలు లాడ్జికి కడతారు. అలా వాళ్ళు కట్టే డబ్బుకి రసీదులు లెక్కలు లేవు. ఏరోజు ఎవరు ఎంత అలాకట్టిందీ చిన్న పుస్తకంలో రాస్తాడు సత్యం. ఆ లెక్కని బట్టే లక్ష్మివాళ్లు వాళ్ళ ఓనర్‌కి కట్టే డబ్బు, మిగిలిన మామూళ్ళూ వుంటాయి. అందు కని లక్ష్మి, సరస్వతి కలిసి సూచించిందేమి టంటే, రోజూ వాళ్ళ లెక్కల్లో చెరో ట్రిప్పు సత్యం తక్కువ రాస్తే ఎవరికీ పెద్దగా అనుమానం వచ్చే అవకాశం లేదు. సత్యానికి రోజుకి పదిహేన్నున నెలకి మూడొం దలు మిగుల్తాయి. జీతంకన్నా యీ గీతం ఎక్కువ.

వాళ్ళు చెప్పినవెంటనే విషయం అర్థం కాలేదు సత్యానికి. లక్ష్మి మరోసారి వివ రంగా చెప్పింది. విషయం అర్థమైనా సత్యా నికి ఆ పద్ధతి ఒప్పుకోవాలనిపించలేదు. వ్యాపారంలో వాటాలాగే కనిపించినా ఏదో దోపిడీలో వాటాలా అనిపించింది సత్యానికి. కావాలంటే వాళ్ల చెప్పినట్లే లెక్కలు రాస్తా నన్నాడు. కానీ తనకి మాత్రం డబ్బొద్ద న్నాడు. దానికి సరస్వతి కొంచెం మొగ్గినా లక్ష్మి ఒప్పుకోలేదు.

"అతనా యింతవరకూ మనని ముట్టుకో లేదు. తన డబ్బుతో టీలు, కాఫీలు తాగి స్తాడు కానీ మనదగ్గర టీచుక్కైనా తాగడు. యిప్పుడూ అదే పద్ధతి అంటే ఎలా.... వొద్దు.... ఎప్పటికేనా అతను సరేనంటేనే చేద్దాం .... యిన్నాళ్లూ యిలా బతకలా.... యిప్పుడూ అలాగే బతుకుదాం"అందిలక్ష్మి. లక్ష్మి అలా అన్నా సత్యం ఏం మాట్లాడ లేదు. ఆ విషయం అంతటితో ఆగి పోయింది. నిజాయితీ అని అన్నా అనక పోయినా, లక్ష్మి ఆ విషయంలో ప్రవర్తిం చిన తీరు సత్యానికి నచ్చింది. శరీరాలు కలవకపోయినా లక్ష్మి మానసికంగా సత్యా నికి మరింత దగ్గరైంది. తన లాగే లక్ష్మి తప్పనిసరి జీవితాన్నే గడుపుతోందనిపిం చింది.

ఏ గొడవా జరక్కపోతే రోజులెలా గడిచేవో.... కానీ ఆ రోజు అకస్మాత్తుగా ఆ గొడవ జరిగింది.

ఆ వూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కి బదిలీ అయి కొత్తాయన వచ్చాడు. కొత్తాయిన్ని కలుసుకోటంలో మాజీ చైర్మన్‌గారు రేం రోజులు ఆలస్యం చేశారు. అంతే ఆ రాత్రి అను కోకుండా శ్రీనివాస లాడ్జి మీద రైడింగ్ జరిగింది. అలాగే వూళ్ళో చాలా వాటి మీద కూడా రైడింగ్ జరిగింది.

లాడ్జిలో దొరికిన ఆడాళ్ళతో పాటు, సత్యాన్ని అరెస్టు చేశారు.

లాడ్జి మీద రైడింగు, సత్యం అరెస్టు వార్త మాజీ చైర్మన్ గారితో పాటు సత్యం తండ్రికి చేరింది. అటువంటి గొడ వలు ఆయనకు అలవాటు లేక పోవటం వల్ల సత్యం తండ్రి విపరీతంగా బాధపడ్డాడు. చాలా సేపు ఏం చెయ్యాలో తోచక చివరికి లాడ్జి ఓనర్ దగ్గరికి వరుగెత్తాడు. గమ్యం చేరే వరకు తనని తాను తిట్టుకుంటూనే వున్నాడు ఆయన. సత్యం వద్దంటున్నా ఆ వుద్యోగానికి పంపి తన కొంప తనే కాల్చు కున్నానని మాజీ చైర్మన్ గారి ముందు గోల పెట్టాడు.

"చూడండి.... యీ వ్యాపారంలో యిలాంటి గొడవలు మామూలే.... మీరు వూరికే కంగారు పడకండి. మీవాణ్ణి రేపి పాటికి విడిపిస్తాను. కోర్టులో కేసూ అదీ లేకుండా చూద్దాం. మీరు అనవసరంగా హడావిడిపడి అల్లరి చెయ్యకండి...." అని నచ్చచెప్పి పంపేశారు మాజీ చైర్మన్ గారు సత్యం తండ్రిని.

తనంతగా తను చెయ్యగలిగిందేం లేదు కాబట్టి వెనక్కి రాక తప్పలేదు సత్యం తండ్రికి. ఈ గొడవలోంచి కొడుకు బైట పడితే తిరిప్పి చచ్చినా ఆ వుద్యోగానికి సత్యాన్ని పంపకూడదను కున్నాడాయన.

జరిగిన గొడవకన్నా, సత్యానికి యీ వుద్యోగం యిష్టం లేదన్నమాట ఎక్కువ యిబ్బంది కలిగించింది మాజీ చైర్మన్ గారికి. "అసలే యిష్టం లేనివాడు....యీ గొడవ జరిగాక మళ్ళీ వుద్యోగానికి రాడు.. నమ్మకంగా పనిచేస్తున్నాడు.,లాడ్జి ఆదా యం పెరిగింది. మళ్ళీ ఎవణ్ణో ఒకణ్ణి పట్టుకోవాలి....వెధవ తలనొప్పి...."అను కున్నాడాయన.

తలనొప్పి అనుకుంటూనే వెళ్ళి కొత్త సర్కిల్‌ని కలిశాడు. ఒకళ్ళమీద మరొకళ్ళకి తిక్కగానేవున్నా, పరస్పర అవసరాల దృష్ట్యా యిద్దరూ రాజీ పడ్డారు. కానీ యీకేసుకి మాత్రం రాజీకి ఒప్పుకోలేదు

సర్కిల్. "నేను పూళోకి రాగానే మొదట బుక్ చేసిన కేసులు, వీటి కోర్టుకి వెళ్ళ నివ్వండి. నాకూ కొంత ురు అవసరమేగా ఆ తర్వాత మనం మీరనుకున్నట్టే చేద్దాం...." అన్నాడు సర్కిల్.

"సరే" వనక తప్పలేదు మాజీ ఛైర్మన్ గారికి.

అరెస్ట్ అవగానే భయం, సిగ్గు, అవమానం అన్నీ కలిసి బాధించాయి సత్యాన్ని. ఒకే సెల్‌లో వుండటం వల్ల లక్ష్మి అన్ని రకాలుగా ధైర్యం చెప్పింది. మర్నాడు సత్యం బెయిలు మీద విడుదలయ్యాడు. విడిపించిన లాడ్జి ఓనరుగారితో మాట్లాడుతూ "జైల్లో వున్న ఆడాళ్ళ సంగతేమిటన్నాడు"

"అది వాళ్ళ ఓనర్ చూసుకుంటాడు. మనకి సంబంధం లేదు..." అన్నాడాయన.

ఇంటికి తీసికెళ్ళి నెమ్మదిగా విషయం అంతా సత్యానికి చెప్పాడాయన. కేసు తప్ప లేదని, కేసుకూడా సత్యం పేరుమీదే పెట్టటం జరిగిందని, అందులో లాడ్జి ఓనర్‌కి తెలియకుండా సత్యమే యీ వ్యవహారం నడిపించినట్టు మరో కేసు వుంటుందని దానికి ఏం సమాధానం కోర్టులో చెప్పాలో లాయరు చెపుతాడని. అన్ని వివరాలు చెప్పాడాయన. చెప్పి "చూడు సత్యం... ఈసారి సర్కిల్‌తో పేచీవల్ల కానీ అవమానం యిలా గొడవలు జరగవు. నువ్వు కంగారుపడి వుద్యోగం మానేయాల్సినపనిలేదు. నీకేం కావాలన్నా నన్ను అడుగు" అన్నాడాయన.

సరేనన్నట్టు తలూపాడు సత్యం,

కేసు పూర్తవటానికి పదిహేను రోజులు పట్టింది. సత్యానికి అయిదు వందలు ఫైను వేశారు, అది లాడ్జి వోనర్ కట్టేశాడు. సత్యం జీతం యాభై రూపాయలు పెంచారు కూడా.

అన్ని గొడవలు పూర్తయిన రోజున సత్యం లాడ్జికి వెడుతుండగా సత్యం తండ్రి "జరిగిన గొడవేదో జరిగిపోయింది. ఇంక యీ వుద్యోగం మానేయి బాబూ ...." అన్నాడాయన.

"ఫరవాలేదు నాన్న .... యిప్పుడింక యిది మానినా, మానకపోయినా ఒకటే...." అన్నాడు సత్యం లాడ్జికి వెడుతూ ....

మరో నాలుగు రోజులకి శ్రీనివాస లాడ్జి తిరిగి పాత హోదాకి వచ్చేసింది. లక్ష్మి, సరస్వతి లాంటి పాత వాళ్ళతో పాటు కొత్త వాళ్ళు శారదా, అనసూయా కూడా వచ్చారు.

సత్యం ఆ రాత్రి లక్ష్మితో మాట్లాడుతూ, మాట్లాడుతూ నెమ్మదిగా దగ్గరికి తీసుకున్నాడు .... తీసుకుని .... "నువ్వు యిదివరకు చెప్పావు గుర్తుందా ...." లెఖ్ఖల్లో ట్రిప్పులు తగ్గించి రాయటం .... అలా చేద్దాం .... అన్నాడు.

"నిజంగానా అంది లక్ష్మి యింతముఖం చేసుకుని నవ్వుతూ.

"నిజంగానే ...." అన్నాడు సత్యం కూడా నవ్వుతూ ....

ఆ యిద్దరి నవ్వుల్లోనూ బైటికి కనపడని విషాదం, వాళ్ళిద్దరికీ అర్థమైంది.

"మొత్తానికిమారేవన్నమాట ...."అంది లక్ష్మి సత్యానికి యింకా దగ్గరవుతూ.

"మారటంకాదు ....మార్చటం .. యిలా మనని మార్చటమే మనచుట్టూ వున్న వాతావరణం వద్దతైనప్పుడు దాని బలానికి మనం తట్టుకోలేనప్పుడు ఏంచెయ్యటం చెప్పు...." అన్నాడు.

పరస్పరంచేరువ, తోడు .. ఈ విలువ యిద్దరికీ తెలుస్తోంది. ఏదోరకంగా శక్తిని కూర్చుకుని ఆ తప్పనిసరి జీవితం నుంచి బైటపడాలన్న ఆశ ఇద్దరికీకలిగింది.అందుకు ఆచీకటి బతుకు కొన్నాళ్ళపాటు తప్పదని యిద్దరికీ తెలుసు.

ఇద్దరూ కలిసిఆ లాడ్జి చీకట్లోనే జీవితాన్ని వెతుక్కునే ప్రయత్నంలో వున్నచోటు నుంచి మరికొంచం కిందకి జారిగారు. ✻

అన్ని రకముల బ్లాకులకు

శ్రీ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్

మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట,

విజయవాడ - 2.

ఫోన్: 77869